# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 12 ఫిబ్రవరి 2025 | ■ 12 పేజీలు




## వైభవోపేతం.. కల్యాణోత్సవం

- వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం
- ఘనంగా మొదలైన గంగాపూర్ జాతర
- నేడు స్వామి వారి రథోత్సవం



3 లో

సోషల్ మీడియాలో

### వైరస్.. వైరల్

ఏపీలో విజృంభిస్తున్న వైరస్

తెలంగాణలో మొదలైన వణుకు..

సరిహద్దుల్లో చెక్ పోస్టులు

ఇతర రాష్ట్రాల కోళ్లకు నో ఎంట్రీ

ఆందోళనలో చికెన్ ప్రియులు

కొద్ది రోజులు దూరంగా ఉంటేనే మేలు అంటున్న వైద్యులు

## నో చికెన్..!

### కోళ్లలో బర్డ్ ఫ్లూ ..

బర్డ్ ఫ్లూ భయపెడుతోంది. చికెన్ ప్రియుల నోరు కట్టేస్తోంది. సోషల్ మీడియాలో వైరస్ న్యూస్ వైరల్ అయిపోయింది. ఏపీలో వైరస్ విజృభిస్తుంటే తెలంగాణలో వణుకుపుట్టిస్తోంది. తెలంగాణ సర్కార్ బర్డ్ ఫ్లూ పై అప్రమత్తమైంది. రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేసింది. సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు ఏపీ నుంచి వచ్చే కోళ్ల వాహనాలను వెనక్కి పంపుతున్నారు. అటువంటి వెహికల్స్‌కు రాష్ట్రంలో ఎంట్రీ లేదని అధికారులు చెబుతున్నారు. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతుండడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. పౌల్ట్రీ ఫాం రైతులకు కూడా వైరస్‌పై అవగాహన కల్పించాలని పశుసంవర్ధకశాఖ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. బర్డ్ ఫ్లూ వైరస్ నేపథ్యంలో చికెన్, గుడ్లు తినే విషయంపై ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. కొన్ని రోజుల పాటు ప్రజలు చికెన్‌కు దూరంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. వైరస్ వార్తతో పౌల్ట్రీ రంగం వ్యవస్థ కకావికలమవుతోంది.





# నీ కోసం నీవే చదివి ఎదగాలి

## ఆలోచింపజేసిన బ్రదర్ షఫీ ప్రేరణాత్మక ప్రసంగం

### కార్యక్రమానికి హాజరైన టెన్త్, ఇంటర్, పీజీ విద్యార్థులు

### 'వ్యక్తిత్వ నిర్మాణం విజయానికి సోపానం' సక్సెస్

నీ కోసం నీవే చదివి జీవితంలో ఎదగాలని, అమ్మానాన్నల కోసమో, స్నేహితుల కోసమో, బంధువుల కోసమో, చుట్టు పక్కల వారికోసమో చదవొద్దని మోటివేషన్ స్పీచ్ నిపుణుడు, ఉత్తమ యువసారథి అవార్డు గ్రహీత బ్రదర్ షఫీ సూచించారు. ప్రపంచంలో కేవలం ఒకశాతం మందిమాత్రమే లక్ష్యాలను సాధిస్తున్నారని, మిగతా 99శాతం మంది కారణాలు చూపుతూ లక్ష్యసాధనను పక్కనపెడుతున్నారన్నారు. మంగళవారం రాత్రి ఉట్నూర్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వ్యక్తిత్వ నిర్మాణం విజయానికి సోపానం సదస్సు' విజయవంతమైంది. సదస్సుకు మోటివేషన్ స్పీచ్ నిపుణుడు, ఉత్తమ యువసారథి అవార్డు గ్రహీత బ్రదర్ షఫీ  హాజరై విద్యార్థులు, ప్రజలనుద్ధేశించి ప్రసంగించారు. సృష్టిలో అన్ని జన్మలకంటే మానవ జన్మ గొప్పదని, భగవంతుడు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రతి వ్యక్తి నిరంతరం సాధన చేయాలన్నారు. ఈ ప్రపంచంలో విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎంతో మంది మహనీయులు నిరూపించారన్నారు.

- యువతను ఆకట్టుకున్న 'వ్యక్తిత్వ నిర్మాణం విజయానికి సోపానం'
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, వెడ్మ ఫౌండేషన్ ఆవిష్కరణ..
- కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు
- ఆదిలాబాద్ జిల్లాలోనే విజయ వంతమైన ప్రేరణాత్మక సదస్సు..
- విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందు సాగాలి..
- ప్రముఖ మోటివేషన్ స్పీచ్ నిపుణుడు, ఉత్తమ యువసారథి అవార్డు గ్రహీత బ్రదర్ షఫీ..
- నాలుగు గంటల పాటు సాగిన షఫీ ప్రసంగంలో విద్యార్థులకు లక్ష్య సాధనంలో దిశానిర్దేశం..

5లో




**లక్ష్య సాధనలో ఎన్నిసార్లు విఫలమైనా సరే మరోకరి సారి ప్రయత్నించు సమస్యను ఎదుర్కొనే సమయంలోనే మన ప్రతిభ కనిపిస్తుంది**

Best Motivational speech

## అదిరిపోయిన వెడ్మ బొజ్జు పటేల్ స్పీచ్



- భావోద్వేగంతో మాట్లాడిన వెడ్మ బొజ్జు
- నా వ్యక్తిగత జీవితంలో ఒడిదుడుకులు ఎన్నో ఎదుర్కొని ఈ స్థాయికి ఎదిగాను..
- మనం సాధించాలనుకున్న లక్ష్యం మనముందుంటే సాధించనిది ఏదీ లేదు..
- అదే ఇప్పుడు నన్ను ఈ స్థాయికి చేర్చింది
- ప్రతీ విద్యార్థిని ఓ లక్ష్యం అనేది ఉండాలి
- ప్రజలకు సేవ చేయాలన్న ఉద్ధేశ్యంతో వెడ్మ ఫౌండేషన్‌ను స్థాపించినట్లు వెల్లడి





## గిరిజన విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను నేర్చుకోవాలి

**సంస్కృతి సంప్ర దాయాలను నేర్చుకొని భావితరాలకు అందించాలి - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గిరిజన సంస్కృతి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు సబ్ కలెక్టర్ యువ రాజ్, వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి సంస్కృతి వేషధారణలో వచ్చి గుస్సాడి, డెంస, తీజ్ నృత్యాలను ప్రదర్శించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్‌ను గుస్సాడి నృత్యం చేస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ భారత దేశంలో వివిధ జాతులు, వివిధ సంస్కృతులు భిన్న దృక్పదాలు, భిన్న తెగలు ఉన్నప్పటికీ ఒకరి సంస్కృతి నుండి ఇంకొకరి సంస్కృతికి చాలా విషయాలు మానవ మాధ్యమం ద్వారా చేరి ఒక స్నేహ సంబంధాన్ని మానవ బంధాలను పెంచే విధంగా తోడ్పడుతున్నాయని, ప్రతి ఒక్కరూ తమ సంస్కృతిలో ఉన్న గొప్పదనాన్ని చాటి చెప్పుకునే అవకాశం మనకు రాజ్యాంగం కల్పించిందన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూ ఇతర సంస్కృతులను గౌరవించడం తద్వారా సమానతను సాధించడమే లక్ష్యంగా సమగ్ర శిక్ష తెలంగాణ వారు ఈ సంవత్సరం ఆదిలాబాద్ జిల్లాలో సంస్కృతి సమ్మేళనం, భిన్న సంస్కృతులు ఉన్నాయన్నారు. గోండు సంస్కృతిలోని చిత్రకళ, నృత్యకళ, గుస్సాడీ, థింసాలను పిల్లలకు నేర్పి వారిచే ప్రదర్శనలు ఇప్పించడానికి రెండు రోజుల వర్క్ షాప్‌ను ఫిబ్రవరి 10, 11 తేదీలలో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఈ రోజు జరిగిన సంస్కృతి సమ్మేళన సభ నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలందరూ గుస్సాడి, థింసా, తీజ్ నృత్యాలను ఎంతో కన్నుల పండుగగా ప్రదర్శించారని, ఈ సంప్రదాయాలు ఎప్పటికి ఇలాగే ఉండేలా చూడాలని ఆన్నారు. విద్యార్థులు చదువుతూ పాటు సంస్కృతి సంప్ర దాయాలను నేర్చుకొని భావితరాలకు అందించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, డ్రాయింగ్, పెయిం టింగ్, గస్సాడీ ప్రదర్శన ప్రకృతితో మమేకమై ఉన్నాయని, ఆధునిక యుగంలో యువత సాంకేతిక ఉపకరణాల వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది సరైనది కాదని, టెక్నాలజీలతో పాటు సంస్కృతి సంప్రదాయాలను నేర్చుకోవాలని, ఆటలు బయట ఆడుకోవాలని ప్రకృతిని చూస్తూ ఆనందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, ఎమ్మార్వో ప్రవీణ్, ఉదయశ్రీ, ఎంఈఓ శ్రీమనుకుమార్ ప్రధానోపాధ్యాయులు, సాకేత్‌రామ్‌మోహన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.






## హైవేల వెంట జీడి తోటలు పెంచండి

**బీజేపీ ఎంపీల విజ్ఞప్తి**




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

జాతీయ రహదారుల వెంట జీటితోటల పెంపకం చేపట్టాలని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ ఎంపి రఘునందన్ రావుతో కలిసి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలో ఎన్‌హెచ్‌ఏఐ చైర్మన్‌ను కలిశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల వెంట జీడి పండ్ల తోటల పెంపకం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. వీటి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అలాగే టోల్ ప్లాజాల యాజమాన్యాలు మారినా వాటిలో పని చేస్తున్న సిబ్బందిని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త సిబ్బంది రాకతో పాత సిబ్బంది ఉపాధి కోల్పోతున్నారని పాత సిబ్బంది జీవనోపాధి కోల్పోకుండా వారినే కంటిన్యూ చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తిపై సానుకూల స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని ఎంపీలు నగేష్, రఘునందన్ రావు వెల్లడించారు.

## మహా కుంభమేళలో ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

దేశ చరిత్రలో మహోన్నత ఘట్టంగా నిలి చేలా కొనసాగుతున్న మహా కుంభ మేళలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ దంపతులు దర్శించుకున్నారు. ఇందులో భాగంగా మహా మునీశ్వర్లతో కలిసి ప్రయాగ్ రాజ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాధువుల నుంచి ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మహా కుంభమేళా ప్రపంచంలోనే అద్భుతమైన, ఆధ్యాత్మికమైన అపురూపమైన దృశ్యం అని ఆయన అన్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి కోట్ల సంఖ్యలో భక్తులు తరలిరావడం చూస్తుంటే ఇలాంటి మహా అద్భుతమైన ఘ ట్టంలో పాల్గొనడం



చాలా ఆనందంగా ఉందన్నారు. కోట్లాది మంది భక్తులు వస్తున్నా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే పాయల్ శంకర్ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు.

## కొత్త రేషన్ కార్డులపై ఆశలు




**దరఖాస్తు చేసుకునేందుకు తరలుతున్న జనాలు**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ మొదలు అవుతుందనే తీపి కబురు రావడంతో మండల కేంద్రాల్లో గల మీసేవ కేంద్రాలు దరఖాస్తుదారులతో ఉదయం నుండే కిక్కిరిసిపోతుంది. గత రెండు రోజుల క్రితమే అప్లై చేసుకోవాలని సంకేతాలు రావడంతో దరఖాస్తు చేసుకుందుకు ప్రజలు సిద్ధం అయ్యారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల మీసేవ కేంద్రాల్లో ప్రక్రియ మెదలు కాలేదు. నిరాశలో ఉన్న వారికి మళ్ళీ అప్లై చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. మంగళవారం నుండి ఆన్లైన్ లో కొత్త రేషన్ కార్డు ప్రక్రియ మొదలవుతుంది. కొత్త రేషన్ కార్డు, పాత రేషన్ కార్డులో పేర్ల తొలగింపు, జత చెయ్యడం లాంటి ప్రక్రియలు ఊపందుకున్నాయి. అయితే చాలా వరకు దరఖాస్తులు కొత్త రేషన్ కార్డుకే వస్తున్నాయని కేంద్రాల నిర్వహకులు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డు వ్యవస్థ లేనందున భారీగా ప్రజలు ఈ తరుణం కోసం వేచి చూస్తున్నారు. చాలా మంది గ్రామ సభలు ప్రజావాణి కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటున్నారు.



## గంగాపూర్ జాతర ప్రారంభం

**తాండూర్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర మంగళవారం ప్రారంభమైంది. జాతరలో భాగంగా మొదటిరోజు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, కొబ్బరి, మామిడాకు తోరణాలు, వివిధ రకాల పూలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. వివిధ రంగుల పూలమాలలతో బాలాజీ వెంకటేశ్వర స్వామి, అలివేలుమంగ, పద్మావతి దేవతా మూర్తులను అందంగా ముస్తాబు చేశారు. అనంతరం వేద పండితులు దుద్దిల్ల నారాయణ శర్మ, ధీరజ్ శర్మ, ఆలయ అర్చకులు గణేష్, ధీనేష్ శర్మ మంత్రోచ్ఛరణలు, భక్తుల కరతాళ ధ్వనుల మధ్య, బ్యాండ్ మేళాలు, ముత్యాల తలంబ్రాలతో అలివేలుమంగా, పద్మావతి, సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఏఎస్పీ చిత్తరంజన్ దంపతులు, బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ పాల్గొని పూజలు చేశారు. బండి చైతన్య- మనోజ్ గౌడ్ దంపతులు గరుడ పల్లకిని విరాళంగా ఇచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ బాపురెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ డీసీపీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్, నాయకులు ఎస్. ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.





## రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తనిఖీలు**

**నిర్మల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని పౌర సరఫరాల అధికారులు ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని పలు రేషన్ దుకాణాలలో పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లక్షణ చందా, ఖానాపూర్, సోన్, నిర్మల్ గ్రామీణ మండలలాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిర్ణిత సమయాల్లో రేషన్ దుకాణాలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలన్నారు. పేదలకు సమయానికి రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. అన్ని రకాల బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని రేషన్ డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. అన్ని రేషన్ దుకాణాల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని



తెలిపారు. తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి, అధికారులు శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస రావు, సుదర్శన్ రెడ్డి, ఎన్ఫోర్స్ మెంట్ డిటీలు కార్తీక్ రెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

- తెలంగాణ సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు
- ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను వెనక్కి పంపుతున్న అధికారులు
- చికెన్ ప్రియులకు తెలంగాణ ప్రభుత్వం హెచ్చరిక
- ఉమ్మడి జిల్లాలో ఎక్కడా నిర్ధారణ కాలేదు
- జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి..

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

చికెన్ ప్రియులకు, కోళ్ల పెంపకందారులకు, చికెన్ వ్యాపారులకు తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ వార్నింగ్ జారీ చేసింది. కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లోని ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో భారీ సంఖ్యలో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్ ఫ్లూయెంజా (హెచ్5 ఎన్1 -బర్డ్ ఫ్లూ) వైరస్ కారణమని నిర్ధారించారు. ఈ వ్యాధి కోళ్లలో వేగంగా వ్యాపిస్తూ తెలంగాణకు కూడా విస్తరించనుందన్న సమాచారం నేపథ్యంలో కొన్ని రోజులు కోళ్ల పెంపకం..మాంసం వినియోగం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని ముందస్తుగా జాగ్రత్తగా ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నట్లుగా తెలంగాణ పశుసంవర్ధక, మత్స్యశాఖ విభాగం తెలిపింది. కోళ్లు, ఇతర జంతువులలో సంభవించే అనుమానస్పద, వైరస్ మరణాల వివరాల పట్ల కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది. కోళ్ల పెంపకందారులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమై బర్డ్ ఫ్లూ వ్యాప్తి, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని పేర్కొంది. జిల్లాలోని కోళ్ల ఫారాల్లో కోళ్లు చనిపోతే వెంటనే సంబంధిత వెటర్నీ దవాఖానలో సమాచారం ఇవ్వాలని యాజమానులకు సూచించారు. ఇప్పటికే బర్డ్ ఫ్లూ వ్యాధిపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జిల్లాలోని కోళ్ల ఫారాల యాజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెటర్నీ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సహకరించాలని, ప్రతి సమాచారం అందించాలని కోళ్ల ఫారాల యాజమానులకు కలెక్టర్లు సూచించారు. మరోవైపు బర్డ్‌ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి కోళ్లు, గుడ్లు, పౌల్ట్రీ ఫీడ్ (కోళ్ల దానా) దిగుమతులను పశుసంవర్ధక శాఖ నిషేధించినట్లు తెలుస్తోంది. అవి ఇతర రాష్ట్రాల నుంచి రావడం ద్వారా వైరస్ వ్యాపించే అవకాశం ఉంటుందని ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అయితే బర్డ్ ఫ్లూ వైరస్ అధిక ఉష్ణోగ్రతలో బతకలేదని.. కోడి మాసం, గుడ్లను బాగా ఉడకబెట్టి తింటే ఎలాంటి ప్రమాదం ఉండదని నిపుణులు చెబుతున్నారు. అధికారులు మాత్రం బర్డ్ ఫ్లూ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలంటున్నారు.

**ప్రజల్లో బర్డ్ ఫ్లూ కలకలం..**

బర్డ్ ఫ్లూ వ్యాప్తి ప్రచారంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పౌల్ట్రీ రంగం కుదేలవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ కావడంతో ఆ భయాలు ఉమ్మడి ఆదిలాబాద్ పౌల్ట్రీ రంగంపై పడింది. చికెన్‌కు దూరంగా ఉండాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లుగా ఓ ఫేక్ న్యూస్ కూడా బాగా వైరల్ కావడంతో జనాలు ఆందోళన చెందుతున్నారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నిర్ధారణ తెలుసుకునేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు పశు సంవర్ధక శాఖ అధికారులు నిత్యం పౌల్ట్రీలను విజిట్ చేస్తూ కోళ్లను పరీక్షిస్తున్నారు. అయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని సదరు శాఖ ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు.

**తగ్గిన విక్రయాలు..**

పౌల్ట్రీ రోజు వారి ఎగుమతులు మంగళవారం నిలిచిపోయాయి. దీంతో వేలాది మంది పౌల్ట్రీ రైతులు నష్టపోనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిత్యం కోట్ల రూపాయల విలువ చేసే చికెన్ వ్యాపారంపై బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందుతోందన్న ప్రచారం ప్రభావం చూపుతోంది. ఇదిలా ఉండగా 15 రోజులుగా వణికిస్తున్న వైరస్ ఏవీఎన్ ఇన్‌ఫ్లూయెంజా H5N-1 అని భోపాల్‌లోని యానిమల్ డిసీజెస్ ల్యాబ్ తేల్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు, పెరవలి మండలం కానూరు గ్రామాల్లో చనిపోయిన కోళ్లకు H5N-1 పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో చికెన్ తినొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.




### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కడా నిర్ధారణ కాలేదు..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు బర్డ్ ఫ్లూకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు కాలేదు. గత రెండు వారాలుగా తాము సిబ్బందితో కలిసి రైతుల ఫాంలకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాం. పౌల్ట్రీల్లో పరీక్షలు నిర్వహించేందుకు గాను సిబ్బందికి ట్రైనింగ్ కూడా ఇచ్చాం. రైతులకు కూడా అవగాహన కల్పించాం. అనవసరమైన అపోహలతో, ఫేక్ ప్రచారాలతో పౌల్ట్రీ ఇండస్ట్రీని దెబ్బతీయొద్దు. ప్రమాదకరమని భావించినా, నిర్ధారణ జరిగినప్పుడు ప్రభుత్వమే చికెన్ తినడంపై నిషేధం విధిస్తుంది. అనేక మంది రైతులు ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్న విషయాన్ని అందరూ గమనించాలి.

**–జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి**

## 14న హిరాసుక జయంతి



**ఉట్నూర్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

ఈనెల 14వ తేదీన ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్డు గ్రామంలో ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే హిరాసుక జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివాసీ ప్రధాన్ సంఘ సభ్యులతో కలిసి జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించిన మహనీయుడు హిరాసుక అని పేర్కొన్నారు. ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్డు గ్రామంలో జరిగే హిరసుక జయంతి వేడుకలకు ఆదివాసీలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అదే విధంగా మండలంలో దంతన్ పల్లి గ్రామంలో ఈనెల 12న నిర్వహించే రమా సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవానికి ప్రజలు రావాలని ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కర పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సంఘం అధ్యక్షుడు కనక సంతోష్, గౌరవ అధ్యక్షుడు మడవి దత్తు, ప్రధాన కార్యదర్శి సోయం రాందాస్, సలహాదారుడు గెడం నిరంజన్, ప్రభాకర్ రెడ్డి, నంది రెడ్డి, సంతోష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కోమటి రెడ్డి, మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



**జన్నారం, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం కలమడుగులో శ్రీనారాయణస్వామి ఆలయ 40వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో మంచిర్యాల, నిర్మల్ జిల్లాల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్రావు పోటీలను మంగళవారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. యువకులు క్రీడల్లో రాణించాలని సూచించారు. వాలీబాల్ పోటీల్లో రెండు జిల్లాల నుంచి 34 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకుడు సన్నీగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాజుగౌడ్, గ్రామ పెద్దలు కిషన్ గౌడ్, దేవేందర్ పాల్గొన్నారు

### బీఆర్ఎస్ హయాంలో చేసిన

## అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

### మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు



**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేయాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా నాయకులు పనిచేయాలన్నారు. ఏడాది తిరగకముందే కాంగ్రెస్ పార్టీ పాలన వైఫల్యం చెందిందని, ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో విఫలం అయ్యారన్నారు. వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతీ కార్యకర్త గ్రామాల్లో తిరుగు తూ కేసీఆర్ చేసిన అభివృద్ధిని, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుపుతూ ప్రచారం చేయాలన్నారు. ప్రతీ కార్యకర్తకు అండగా తాను ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ మండల అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, చుంచు చిన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ నలుమాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నడిపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నడిపల్లి విజిత్‌రావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాజన్న, బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు. మంచిర్యాలలోని ఎల్‌ఐసీ కాలనీలో దివాకర్‌రావు హాజీపూర్ మండల బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు.

### సంత్ సేవాలాల్ మహరాజ్‌ను

## స్ఫూర్తిగా తీసుకోవాలి



**దండేపల్లి, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ ఆచరించిన విధానాలు. అందించిన సేవలు నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని దండేపల్లి మండల బంజారా సేవా సమితి నాయకులు గడ్డం త్రిమూర్తి మంగళవారం మండలంలోని మామిడిపల్లిలో జెండా ఎగురవేసి సంత్ సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపించారని, అనేక ఇబ్బందులకు గురిఅవుతున్న బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు తన బోధనల ద్వారా విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం లాంటి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు. సంత్ సేవాలాల్ ఆచరించిన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని. మహనీయులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగలని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రాంచందర్, సత్తయ్య, భూక్యా రాములు, అజ్మీరా రవి, భూక్యా మల్లేష్, ఇస్లావత్ శంకర్ రవి కృపాకర్ పరశురామ్ పాల్గొన్నారు.






# స్థానిక సంస్థల ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)** రాబోవు సర్పంచ్, వార్డు సభ్యులు, ఎం.పి.టి.సి., జెడ్.పి.టి.సి. స్థానిక సంస్థల ఎన్నికల లో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ఎస్.సి. కార్పొరేషన్ ఈడి, దండేపల్లి మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్ లతో కలిసి స్టేజ్-1, 2 ఆర్.ఓ.లు, స్టేజ్-1 ఎ.ఆర్.ఓ., మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, హ్యాండ్ బుక్ నిర్వహణ, ఎన్నికల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఈ క్రమంలో విధులు నిర్వహించే అధికారులు తమకు అందిస్తున్న శిక్షణను ఏకాగ్రత్తతో నేర్చుకోవాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 31 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రూట్, జోనల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులను పరిశీలించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి గడువు ముగిసేంత వరకు అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, సమర్థవంతం గా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్, పరి శీలన, ఉపసంహరణ ప్రక్రియలో నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో మంచి ర్యాల, బెల్లంపల్లి డివిజన్లలో 16 మండలాలు, 2 వేల 680 వార్డులు, 306 గ్రామపంచా యతీలు, 47 క్లస్టర్లు, 129 ఎం.పి.టి.సి., 16 జెడ్.పి.టి.సి.లుగా ఎన్నికలు జరుగుతాయని, సర్పంచ్, ఎం.పి.టి.సి. స్థానాలకు గులాబి రంగు బ్యాలెట్ పేపర్, జెడ్.పి.టి.సి., వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ విని యోగించడం జరుగుతుందన్నారు. ఎన్నికలలో భాగంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, జోనల్, ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్, సహాయకులు ఇతర సిబ్బందిని నియమించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఫారాలు, కవర్లు, పోలింగ్ సామాగ్రి అవసరమైన మేరకు సమకూర్చడంతో పాటు అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చని తెలి పారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు.

# దాడి చేసిన వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తాం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియాలో ఈనెల 7న దాడికి పాల్పడిన వ్యక్తులపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తాండూరు మండలానికి చెందిన బండారు వంశీపై బీరు సీసాలతో మూకుమ్మడిగా దాడి చేసిన ఘటనలో బెల్లంపల్లి టు టాప్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైదని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తరలిపోనున్న ఏసీబీ కార్యాలయం!

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కార్యాలయం మంచిర్యాల జిల్లాకు తరలిపోనుంది. ఈ నెల 14న ఇక్కడి నుంచి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. మంచిర్యాలలోని సింగరేణి క్వార్టర్స్లో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదివరకు పని చేసిన అధికారులు జిల్లాలో ఉన్న కార్యాలయాన్ని మంచిర్యాలకు తరలించేందుకు ఉన్న తాధికారులకు లేఖ రాయడంతో అనుమతి వచ్చినట్లు సమాచారం. ఇదివరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కొనసాగిన స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సైతం అధికారులు మంచిర్యాల జిల్లాకు తరలించారు. ఉమ్మడి జిల్లా కేంద్రంగా ఉన్న ఆదిలాబాద్ నుంచి మంచిర్యాల జిల్లాకు కార్యాలయాలను తరలించడంపై జిల్లా ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ కేసులు ఎక్కువగా నమోదు కావడం లేదని, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లోనే ఎక్కువగా నమోదు అవుతుండడంతో ఈ కార్యాలయాన్ని అక్కడికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులకు జిల్లా అనుకూలంగా లేకపోవడం, మంచిర్యాల ప్రాంతంలో రైల్వే స్టేషన్ ఉండడంతో వారి జిల్లాలకు వెళ్లేందుకు అనుకూలంగా ఉండడంతోనే అక్కడికి తరలిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.




# గవర్నర్‌ను కలిసిన ఆర్జీయూకేటీ విద్యార్థులు



**బాసర, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
వీసీ, ప్రొఫెసర్ గోవర్ధన్ నేతృత్వంలోని బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులు, అధ్యాపకుల బృందం మంగళవారం గవర్నర్ జిష్ణుదేవవర్మతో హైదరాబాద్‌లోని రాజభవన్‌లో సమావేశమై గ్రామీణ ఔత్సాహిక రంగాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలపై చర్చిం చారు. విద్యార్థులు మనీశ్, స్వర్ణలత, జావేద్ కూడిన బృందం గ్రామీణ సామర్థ్యాలను వెలికితీసే ప్రాముఖ్యతను వివరించారు. ఇంక్యుబేషన్ సెంటర్ను స్థాపించడానికి మద్దతు కోరారు.

# కళాకారుల సమస్యలను అసెంబ్లీలో చర్చిస్తా



**నిర్మల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
అసెంబ్లీ సమావేశాల్లో కళాకారుల డిమాండ్లను ప్రస్తావించి పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళా ఉత్సవం అవార్డు ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే కళాకారులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన గత ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ఆ ప్రభుత్వం తోవలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగుతోందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాకారులను తప్పకుండా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కళాకారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరినాయక్, ఒడిసెల అర్జున్, సాయి, కళా సంస్థ అధ్యక్షురాలు రాజశ్రీ, జిల్లా అధ్యక్షుడు దిగంబర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, పాల్గొన్నారు.

# మా భూములు ఇవ్వం

- ఎన్‌హెచ్-63భూసేకరణకు వ్యతిరేకంగా గ్రామస్తుల ఆందోళన
- మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నుంచి క్యాతనపల్లి మున్సిపాలిటీలోని కుర్మపల్లి వరకు కొత్తగా నిర్మించనున్న ఎన్‌హెచ్-63 ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణానికి తాము భూములు ఇవ్వమని యజమానులు మంగళవారం ఆందోళనకు దిగారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ శివారులో నేషనల్ హైవే బైపాస్ రోడ్డు కోసం ఎన్‌హెచ్ అధికారులు సర్వేకు వచ్చారు. ఈ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న పలువురు ఢిల్లీకి చెందిన సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ ఎక్స్పర్ట్ డాక్టర్ ఆనంద్, నేషనల్ హైవే సైట్ ఇంజినీర్ సంతోష్ ఎదుట నిరసన తెలిపారు. అప్పులు చేసి తాము విలువైన భూములు కొనుగోలు చేస్తే నామమాత్రపు రేటు చెల్లించి భూములు లాక్కోవాలని చూడటం సరికాదన్నారు. అసలైన పట్టాదారులకు కాకుండా ఇతరుల పేరిట నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. దీంతో పరిహారం భూయజమానులకు కాకుండా వేరే వారికి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మిసామ్యాచ్ అయిన భూముల సర్వే నంబర్లు మార్చాలని, డాక్యుమెంట్ల ప్రకారం అసలైన యజమానులకు నోటీసులివ్వాలని పలుమార్లు మందమర్రి తహసీల్దార్, మంచిర్యాల ఆర్డీవోలకు విన్నవించినా పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. సర్వే నంబర్లలో తప్పులు, పట్టాదార్ల పేర్ల మార్పులు చేయడంతోపాటు మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం చెల్లిస్తే రోడ్డు నిర్మాణానికి సహకరిస్తామని స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కొంతమంది బడా వ్యాపారులకు లబ్ధి చేకూర్చేందుకే రోడ్ అలైన్మెంట్ మార్చి తమను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఈ రోడ్డు బొక్కలగుట్ట శివారు నుంచి వెళ్లేలా అలైన్మెంట్ మార్చాల ని డిమాండ్ చేశారు. రైతుల అభ్యంతరాలు, సమస్యలను ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు.

# సీఎంను కలిసిన దుర్గే నారాయణ్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా మహర్ సంఘ నాయకుడు దుర్గే నారాయణ్ మంగళవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పంచశీల కండువాతో సన్మానించారు. ఎస్సీ కులంలో జరుగుతున్నా వర్గీకరణపై చర్చించారు. జిల్లా అభివృద్ధికి కృషి చేయాలనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తదితరులున్నారు.







# నీకోసం నీవే చదివి ఎదగాలి




- ఆలోచింపజేసిన బ్రదర్ షఫీ ప్రేరణాత్మక ప్రసంగం
- యువతను ఆకట్టుకొన్న వ్యక్తిత్వ నిర్మాణం విజయానికి సోపానం సదస్సు
- వెడ్మ ఫౌండేషన్ ఆవిష్కరణ
- వేలాదిగా హాజరైన విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు
- విజయ వంతమైన ప్రేరణాత్మక సదస్సు
- భావోద్వేగంతో మాట్లాడిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- తన వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి ఎదిగానన్నారు..
- మనం అనుకున్న లక్ష్యం మనముందే సాధించనిది ఏదీ లేదు..
- అదే ఇప్పుడు నన్ను ఈ స్థాయికి చేర్చింది..
- ప్రతీ విద్యార్థిని ఓ లక్ష్యం అనేది ఉండాలి
- రాజకీయాలతో ప్రజలకు సేవ చేయాలన్న ఉద్ధేశ్యంతో వెడ్మ ఫౌండేషన్‌ను స్థాపించినట్లు పేర్కొన్నారు.







**ఉట్నూర్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
నీ కోసం నీవే చదివి జీవితంలో ఎదగాలని, అమ్మా నాన్నల కోసమో, స్నేహితుల కోసమో, బంధువుల కోసమో, చుట్టు పక్కల వారికోసమో చదవొద్దని మోటివేషన్ స్పీచ్ నిపుణుడు, ఉత్తమ యువసారథి అవార్డు గ్రహీత బ్రదర్ షఫీ సూచించారు. ప్రపంచంలో కేవలం ఒకశాతం మందిమాత్రమే లక్ష్యాలను సాధిస్తున్నారని, మిగతా 99శాతం మంది కారణాలు చూపుతూ లక్ష్యసాధనను పక్కనపెడుతున్నారన్నారు. మంగళవారం రాత్రి ఉట్నూర్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వ్యక్తిత్వ నిర్మాణం విజయానికి సోపానం సదస్సు' విజయవంతమైంది. సదస్సుకు మోటివేషన్ స్పీచ్ నిపుణుడు, ఉత్తమ యువసారథి అవార్డు గ్రహీత బ్రదర్ షఫీ హాజరై విద్యార్థులు, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సృష్టిలో అన్ని జన్మలకంటే మానవ జన్మ గొప్పదని, భగవంతుడు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రతి వ్యక్తి నిరంతరం సాధన చేయాలన్నారు.

ఈ ప్రపంచంలో విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎంతో మంది మహనీయులు నిరూపించారన్నారు. సమస్యలు ఎదురవగానే జీవితం ఇంతే అని అనుకోకూడదని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. నీవు చెప్పదలుచుకున్న విషయం నిజమైతే ఎవరికి భయపడవల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ పాల్గొని వ్యక్తిత్వ నిర్మాణంపై చేసిన ప్రసంగం యువతను ఆలోచింపజేసింది. ఆయన ప్రసంగం సభకు హాజరైన ప్రతి ఒక్కరిని ఆకట్టుకొంది. నాలుగు గంటల పాటు సాగిన కార్యక్రమంలో బ్రదర్ షఫీ తన ప్రసంగం ద్వారా విద్యార్థి విద్యార్థులకు విజయం దిశగా పయనించేందుకు వ్యక్తిత్వ నిర్మాణం ఎలా ఉండాలానే అంశాలను వివరించారు. కార్యక్రమానికి పదో తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్, డిగ్రీ, పిజీ విద్యార్థులు హాజరై ప్రేరణ పొందారు. కార్యక్రమంలో మాట్లాడిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తన వ్యక్తిగత జీవితంలో పడ్డ బాధలు, స్వయం కృషితో ఎమ్మెల్యే స్థాయికి ఎదిగెందుకు పడ్డ శ్రమ, కృషి, ఏర్పర్చుకొన్న ప్రజా సంబంధాలను వివరిస్తూ విద్యార్థులను మైమరిపింప జేశారు. రాజకీయలే కాకుండా ప్రజలకు పేద స్వచ్ఛంద సేవ అందించేందుకు వెడ్మ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా వెడ్మ ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు విద్యార్థులు కృజ్ఞతలు తెలిపారు.







# 'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త వరంగల్ సంచాలకులు సత్యనారాయణరెడ్డి
- విద్యార్థులు మానసిక ఆందోళనకు గురికావొద్దు

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
రాబోయే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త వరంగల్ సంచాలకులు సత్యనారాయణరెడ్డి అధికారులకు సూచించారు. జిల్లాలోని మండల విద్యాధి కారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో నస్పూర్‌లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమాల అమ లుకు అందిస్తున్న నిధులు నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని సూచించారు. టుడైస్ ప్లేస్‌లో పాఠశాలలో వసతుల వివరాలను నమోదు చేయాలని, పీజీఐలో జిల్లా, రాష్ట్ర ర్యాంక్‌లను మెరుగుపర్చడం కోసం చొరవ చూపాలన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఆర్‌జేడీ సూచించారు. మార్చిలో జరిగే పదోతరగతి పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులు ప్రణాళికను



రూపొందించుకుని వందశాతం ఫలితాలు సాధించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. సమా వేశంలో ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి లలిత, పరీక్షల విభాగం సహాయ కమిషనర్ దామో దర్‌రావు, జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు చౌదరి యశోద, శ్రీనివాస్, సత్యనారాయణ మూర్తి, ఏఎస్‌సీ రాజ్‌కుమార్, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దు..**
పదోతరగతి విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దని, శ్రద్ధతో చదివి పరీక్షలు రాసి మంచిఫలితాలు సాధించాలని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారానా సూచించారు. విదార్థులకు ప్రేరణ కల్పించడానికి నస్పూర్ పట్టణం తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ పాఠ శాల మంగళవారం టీసాట్ చానల్ ద్వారా సందేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో ముం దుకు వెళ్ళాలని సూచించారు. అంతకు ముందు పాఠశాలను విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణరెడ్డి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకందు తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదివితే బంగారుభవిష్యత్ ఉంటుందని, ఉన్నతస్థాయికి ఎదిగే అవకాశం ఏర్పడుతుందని సత్యనారాయణ రెడ్డి సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణంలోని దేవి ఫ్యామిలీ రెస్టారెంట్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఉట్నూర్‌కుచెందిన పెందూర్ ఉషారాణి అక్కడికి భోజనం చేసేందుకు వెళ్లగా, మంచూరియాలో కుళ్లిన వాసన రావడంతో డయల్ 100కు ఫోన్ చేశారు. విషయాన్ని పోలీసులు స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం అందించారు. దీంతో ఫుడ్‌సేఫ్టీ అధికారిశ్రీధర్‌తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ నరేందర్ హోటల్‌కు వెళ్లి తనిఖీలు చేపట్టారు.నమూనాలను సేకరించి వాటిని ల్యాబ్‌కు పంపించినట్లు పేర్కొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

**నిర్మల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉమ్మడి ఆదిలాబాద్- నిజామాబాద్-కరీంనగర్-మెదక్ జిల్లాల బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు జీతాలు, పీఆర్సీ, డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా, వారి హక్కులను కాలరాశాయని ఆరోపించారు. గత ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 10వేల పీఎస్హెచ్ఎం పోస్టుల మంజూరుకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జీవో 317 బాధితులకు న్యాయం చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని విమర్శించారు. ప్రస్తు తం తెలంగాణలో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వల్లనేనని పేర్కొన్నారు. తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు. నవీన్, రాష్ట్ర నాయకులు శశికాంత్, రాజేశ్వర్, బీజేపీ నాయకుడు అయ్యన్నగారి భూమయ్య, పెన్షనర్ల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు ఎంసీ లింగన్న పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను వంచిస్తున్న కాంగ్రెస్ : బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

## ఎమ్మెల్సీ అభ్యర్థులతో సమావేశం

**నిర్మల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో 14 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడు తూ.. ఎన్నికలకు ముందు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ఉద్యోగులను పే స్కేల్, పీఆర్సీ తదితర అంశాల్లో విఫలమైందని ఆరోపించారు. రిటైర్డయిన వారికి నెలలు గడిచినా బెనిఫిట్స్ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. పెన్షనర్లనూ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య మాట్లాడుతూ.. నిరుద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటామని హామీ ఇచ్చారు. ముధోల్ ఎమ్మెల్యే రామారా వు పటేల్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నా యకులు సత్యనారాయణగౌడ్, అయ్యన్నగారి భూమయ్య, మెడిసెమ్మ రాజు,



సామ రాజేశ్వర్‌రెడ్డి, అయ్యన్నగారి రాజేందర్, కార్యకర్తలు, పట్టభద్రులు, బీజేపీ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించాలి





## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు, నిబంధనలు తదితర అంశాలపై ఎన్నికల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఎన్. రవి, లింబాద్రి ఎన్నికల ముందు, ఎన్నికల పోలింగ్, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిలాలో ఏర్పాటు చేసిన 31 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రూట్, జోనల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల రోజు ముందు, ఉదయం పది గంటలకు ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు నిర్ణీత ప్రదేశానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రిని సరి చేసుకోవాలి అన్నారు. పేపర్ సామగ్రిలో ముద్రణ లోపం, చిరిగిపోయిట్లు ఉన్న వాటిని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటర్లు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమచేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి, 18 సంవత్సరాల నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామాగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), కిషోర్ కుమార్, నిర్మల్, భైంసాల ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డీ పర్యటన

**లక్ష్మణచాంద, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
టాస్క్ ఫోర్స్ ఓఎస్‌ఓ శ్రీధర్ రెడ్డి మంగళవారం జిల్లాలో పర్యటించారు. లక్ష్మణచాంద మండలంలోని తిర్పెల్లి రైసెమిల్లులో సోమవారం సివిల్ సప్లయ్ అధికారులు, పోలీసులు సంయుక్తగా దాడులు నిర్వహించగా 3,011 మెట్రిక్ టన్నుల వరిధాన్యం గోల్మాల్ అయినట్లు ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ ఓఎస్‌ఓ శ్రీధర్‌రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. తిర్పెల్లి, లక్ష్మణచాంద, పొట్టపెల్లి, రాచాపూర్, వడ్యాల్, కన కాపూర్ గ్రామాల్లోని రేషన్ షాపులను తనిఖీ చేశారు. అనంతరం సోన్ మండలంలోని కూచన్పెల్లిలో రేషన్షపును తనిఖీ చేశారు. నిర్మల్ మండలంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ డీఎస్పీ శేఖర్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్ రావు, ఎన్ఫోర్స్మె టీటీ కార్తీకెడ్డి, పాల్గొన్నారు.

## చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

**ముథోల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
చేపలవేటకు వెళ్లి చెక్ డ్యాంలో నీటమునిగి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై మాలిక్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని వాలేగాం గ్రామానికి చెందిన పల్లపు నర్సయ్య (45) సోమవారం చేపలు పట్టేందుకు మాటేగాం స మీపంలోని చెక్ డ్యాంకు వెళ్లాడు. రాత్రయినా ఇంటికి తిరిగిరాక పోవంతో మంగళవారం కు టుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా గజ ఈతగాళ్లలో గాలించి మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.








## యువతను ఆకట్టుకున్న

# వ్యక్తిత్వ నిర్మాణం విజయానికి సోపానం సదస్సు



















# మార్కెట్ కార్యదర్శుల సస్పెన్షన్

### వరంగల్ రీజియన్‌లో ఏడుగురిపై వేటు
### సీసీఐ కొనుగోళ్లపై ఆరా - టీఆర్‌లో తేడాలే కారణం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై వరంగల్ రీజియన్‌లో ఏడుగురు మార్కెట్ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర మార్కెటింగ్ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. (సీసీఐ) పత్తి కొనుగోళ్ల కోసం జారీ చేసిన టెంపరరీ రిజిస్ట్రేషన్(టీఆర్)లో తేడాలు గుర్తించిన అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో ఆదిలాబాద్, చెన్నూర్, పెద్దపల్లి, వరంగల్, జనగామ, భద్రాచలం, సిద్దిపేట జిల్లా చిన్న కోదూరు మార్కెట్ కార్యదర్శులు ఉన్నట్లు వరంగల్ రీజియన్ జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాల్లో, మార్కెట్ జారీ చేసిన టీఆర్‌లో తేడాలు ఉన్నట్లు గుర్తించిన ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి నిర్మల, జనగామ మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్సస్పెన్షన్‌కు గురైనట్లు పేర్కొన్నారు.

**పెద్ద మొత్తంలో కొనుగోళ్లు...**

ప్రస్తుత సీజన్‌లో దళారులు రైతుల పేరుతో పెద్ద మొత్తంలో పత్తిని తీసుకొచ్చి సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినట్లు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. దీంతో అధికారులు రాష్ట్రంలోని మార్కెట్ కమిటీల వారీగా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయాలపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది. గతేడాదికంటే రెట్టింపుగా ఈఏడాది సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లు జరగడంతో ఫిర్యాదులకు బలం చేకూరింది. పత్తి సాగు చేసిన సమయంలోనే ఆయా మండలాల్లోని వ్యవసాయ అధికారులతో రైతులు తమపేర్లను నమోదు చేసుకోవాలి. విషయం తెలియని పత్తి రైతులు సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకునేందుకు సంబంధిత ఏఓలతో ధ్రువీకరణ పత్రాలు పొంది మార్కెట్‌కు వస్తే టెంపరరీ రిజిస్ట్రేషన్ (టీఆర్)లను మార్కెట్ అధికారులు జారీ చేస్తారు. ఈ టీఆర్ ప్రకారం సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తుంది.

**వెసులుబాటే ఆసరాగా..**

ఈ సీజన్‌లో మార్కెటింగ్ శాఖ టీఆర్ జారీ అధికారం మార్కెట్ కార్యదర్శులకు అప్పగించినట్లు తెలిసింది. ఈ వెసులుబాటును ఆసరాగా చేసుకున్న దళారులు ఇతర జిల్లాల నుంచి పత్తిని కొనుగోలు చేసి ఇక్కడ జారీ చేసిన టీఆర్‌లో విస్తీర్ణం నమోదు చేసి మార్కెట్ అధికారులను తప్పుదోవ పట్టించినట్లుగా తెలిసింది. విషయం సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో డాటా ఎంట్రీ చేసిన సిబ్బంది గుర్తించినప్పటికీ దళారులతో కుమ్మక్కైనందునే ఈ దందా కొనసాగినట్లుగా తెలుస్తోంది. ఈకారణంగా కార్యదర్శులపై సస్పెన్షన్ వేటుపడినట్లు సమాచారం.

## షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

ఎలాంటి షరతులు లేకుండా రైతుల నుంచి పత్తి పంట కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడుశ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట మంగళవారం రైతులు నిర్వహించి నిరసనకు సీపీఎం మద్దతు ప్రకటించింది. నాయకులు మాట్లాడుతూ ఆసిఫాబాద్‌లోని మార్కెటింగ్ అధికారులు ప్రైవేట్ వ్యాపారులతో కుమ్మకై క్క పత్తి కొనుగోళ్లలో ఆంక్షలు పెడుతున్నారని ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం నుంచి సర్వర్ డౌన్ ఉందనే పేరుతో కొనుగోళ్లు నిలిపివేశారన్నారు. అద్దె వాహనాల్లో పత్తి పంను తీసుకువచ్చిన రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. అలాగే స్థానిక మిల్లుల్లో 1500 క్వింటాళ్ల వరకే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. షరతులు లేకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ దేవిడక్కు వినతిపత్రం అందించారు. రైతులు, నాయకులు పెంటయ్య, నితిన్, మహదు, గోపాల్, పోచన్న, సాయి, కిరణ్, వెంకటేశ్, వినోద్, ముస్తాఫా, దత్తు పాల్గొన్నారు.

# కనుల పండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

### ఘనంగా మొదలైన గంగాపూర్ జాతర
### నేడు స్వామి వారి రథోత్సవం

మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని రెబ్బెన మండలం గంగాపూర్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుంచి స్వామి వారి జాతర మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. ముందుగా గర్భాలయంలోని వెంకన్న, అలివేలు మంగ, పద్మావతి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేదపండితులు మండపానికి తీసుకువచ్చారు. 'గోవిందా.. గోవిందా.. అంటూ భక్తులు గోవింద నామస్మరణ చేశారు. అశేష భక్తజనం మధ్య వేదపండితుల మంత్రోచ్ఛరణలతో ఆలయం ఎదుట ఉన్న గంగాపూర్ వాగులో స్వామి వారి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం గంగాపూర్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి స్వామి వారికి పట్టు వస్త్రాలు వచ్చాయి. కలెక్టర్ వెంకటేశ్ దోత్రె, ఏఎస్పీ చిత్తరంజన్, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ టీటీడీ నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను కల్యాణ మండపం వరకు తీసుకువచ్చి స్వామి వారికి సమర్పించారు. టీటీడీ నుంచి స్వామి వారి కంకణాలు, తీర్థప్రసాదాలను భక్తులకు అందించారు.

**నేడు స్వామి వారి రథోత్సవం...**

రెండో తిరుపతిగా పేరు గాంచిన గంగాపూర్ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘ శుద్ధ పౌర్ణమి రోజు తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడు రెండు గడియల పాటు ఇక్కడ భక్తులకు దర్శనమిస్తారని ప్రగాఢ నమ్మకం. మాఘశుద్ధ పౌర్ణమి బుధవారం సాయంత్రం 6.15 నిమిషాలకు గంగాపూర్‌లో స్వామి వారి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేం దుకు దాదాపు 1.5 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర ఏర్పాట్లను ఏఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షించారు. మండల కేంద్రంలోని రైల్వేగేట్ వద్ద వాహనాల రాకపోకలు, ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బందోబస్తు పరిశీలించారు. జాతర జరిగే ప్రాంతం లోపలికి వాహనాలను అనుమతించవద్దన్నారు. వాహనాలు పార్కింగ్ స్థలాల్లో నిలిపేవిధంగా చూడాలని ఆదేశించారు.

**స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు...**

బాలాజీ వేంకటేశ్వర స్వామి వారిని ఆర్డీవో లోకేశ్వర్రావు, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాంనాయక్, జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్గౌడ్, తహసీ ల్దార్ రామ్మోహన్ రావు, ఎంపీడీవో శంకరమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లావుడ్య రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవాజీ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ పల్లె ప్రకాశరావు, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవకుమార్ పాల్గొన్నారు.

# నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న అప్పు గొడవ

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

అప్పు ప్రాణానికి ముప్పు అంటారు పెద్దలు.. కుటుంబ అవసరం నిమిత్తం భార్యాభర్తలు కలిసి తీసుకున్న రుణం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న ఘటన జిల్లా కేంద్రంలోని వడ్డెం కాలనీలో చోటు చేసుకుంది. ఎస్సై వినీత తెలిపిన వివరాల మేరకు జైపూర్ మండలం ఇందారంకు చెందిన భాగ్యరేఖ (32)కు వడ్డెర కాలనికి చెందిన మనుబోతుల సురేష్తో పదేళ్ల క్రితం వివాహమైంది. కొద్దిరోజుల క్రితం కుటుంబ అవసరాల నిమిత్తం తెలిసిన వారి వద్ద లక్షా 50వేలు అప్పుగా తీసుకున్నారు. ఈ విషయంలో ఇద్దరికీ తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 10న మళ్లీ గొడవ జరగడంతో సురేష్ భీమారంలో ఉంటున్న అక్క ఇంటికి వెళ్లగా భాగ్యరేఖ స్థానికంగా ఉంటున్న అత్తగారింటికి వెళ్లింది. మంగళవారం ఉదయం తాము ఉంటున్న ఇంటికి వచ్చిన భాగ్యరేఖ ఇంటిపైకప్పుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుత్ తీగలకు తగిలి వృద్ధుడు

**కాసిపేట, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

పెరటిచుట్టూ అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి వృద్ధుడు, గేదె మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు కోనూర్కు చెందిన అంకతి మల్లయ్య (64)కు చెందిన గేదె కనిపించకపోవడంతో మంగళవారం వెతికేందుకు వెళ్లాడు. ఎంతకూ తిరి గిరాకపోవడంతో అతని కుమారుడు శ్రీకాంత్ తన తండ్రికోసం వెతుకు తుండగా అంకతి రాజయ్య ఇంటి వెనకాల పెరటిచుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్వైరు తగిలి మల్లయ్య, గేదె మృతిచెంది ఉండడాన్ని గమనించారు. మృతుని కుమారుడిఫిర్యాదు మేరకు నిందితుడు అంకతి రాజయ్యను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు మందమర్రి సీఐ శశిధర్రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

వందఫీట్ల రోడ్డు మూల మలుపు వద్ద 2024 డిసెంబర్ 9న రాత్రి 10 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. హాజీపూర్ మండలం ముల్కల్లకు చెందిన జెట్టి శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై మంచిర్యాలలోని గణేష్‌నగర్ వెళ్తుండగా సీసీసీ వైపు నుంచి మంచిర్యాలకు బైక్పై వస్తున్న జెట్టి శ్రీనివాస్‌ను అతివేగంగా ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ముందుగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి, మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించారు. శ్రీనివాస్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## మంచిర్యాలలో యువతి అదృశ్యం

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఏసీసీ కాలనీకి చెందిన బూడిద తిరుపతి-సుమలత దంపతుల కుమార్తె శునిష (22) అదృశ్యమైనట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. సదరు యువతి తరచూ ఫోన్లో మాట్లాడుతుండగా తల్లి సుమలత మందలించింది. దీంతో మనస్తాపానికి గురై ఈ నెల 4న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు తెలిసిన చోట వెతికినా ఆ చూకీ లభించకపోవడంతో మంగళవారం సుమలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## సమాజంలో మహిళలను సమానంగా చూడాలి

**దస్తురాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

పురుషులతో పాటు మహిళలను సమానంగా చూడాలని మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్టులు జ్యోతి, మౌనిక, శైలజ, పద్మావతిలు అన్నారు. బేటీ బచావో బేటీ పడావో పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 45 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో, కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, లింగ సమానత్వం, ఆడపిల్లల చదువు ప్రాముఖ్యత, బాలికల సాధికారత, చైల్డ్ లైన్ సర్వీసెస్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్,బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం 2006, సైబర్ క్రైమ్, హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098 ,181, 1930, ఆరోగ్య పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో తిరుమల, హెచ్ఎం చందులాల్, అంగన్వాడి సూపర్‌వైజర్ రాధా, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**నిర్మల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

ఇసుకను అక్రమంగా రవాణా చే స్తే చర్యలు తప్పవని ఎస్పీ జానకీ షర్మిల హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాజులపేట్, రాంనగర్, మంజులాపూర్ ప్రాంతాల్లో అక్రమ ఇసుక నిల్వలు, వే బిల్లులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందు కు ప్రత్యేక పోలీస్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీంల ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా పరిధిలో 17 ఇసుక రీచ్లు, 35 ఇసుక నిల్వలున్నట్లు పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ అధికా రుల సహకారంతో అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. బైంసా ఏఎస్పీ అవినాష్, నిర్మల్ ఏఎస్పీ రాజేశ్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్కుమార్, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షుద్ర పూజలు చేసి వ్యక్తుల రిమాండ్

**బెజ్జూర్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలం ఏటిగూడ గ్రామానికి చెందిన ఎర్నాగి చిన్నయ్య జనవరి 16న అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పత్తి చేనులో పూడ్చి పెట్టారు. 28వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా గుప్త నిధులు తవ్వకం కోసం చిన్నయ్య సమాధి వద్ద ఐదుగురు వ్యక్తులు క్షుద్ర పూజలు చేసి మృతదేహం ఐదు ఎముకలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఎస్సై ప్రవీణ్ కుమార్ విచారణ చేపట్టి బెజ్జూర్ మండలం గొల్లవాడకు చెందిన ఇనుగుర్తి రమేశ్, గబ్బాయికి చెందిన శంకర్, ఏటిగూడకు చెందిన గెడెం రావుజీ, రాంనగనగర్‌కు చెందిన పరమేశ్వర్, రామమడుగు మండలం కొక్కెరకుంట గ్రా మానికి చెందిన రాజుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మందమర్రి, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**



మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధి అందుగులపేట సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లాలోని (బసంత్నగర్) కన్నాల గ్రామానికి చెందిన కనుకయ్య (40) ఎన్టీపీసీలో లారీలో జిప్సం నింపుకుని మహారాష్ట్రలోని మణిగఢ్ కు వెళ్లి వస్తుండగా అందుగులపేట వద్ద జాతీయ రహదారిపై నీళ్ల ట్యాంకర్ను ఢీకొట్టాడు. లారీ క్యాబిన్ నుజ్జునుజ్జు కావడంతో కనుకయ్య అందులో 'ఇరుక్కుని ఊపిరాడక మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆ హీరో కోసం భారీ సినిమాను రిజక్ట్ చేసిన అనన్యపాండే



బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.



## సూర్యతో నటించడం గర్వంగా ఉంది : పూజా హెగ్డె

హీరో సూర్య నటించే 69వ చిత్రంలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా ఉందని ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అన్నారు. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న 'రెట్రో' మూవీ చిత్రీకరణ పూర్తి చేసి మే ఒకటో తేదీన రిలీజ్ చేయనున్నారు. ఇందులో తనకు దక్కిన అవకాశంపై పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు నేను నటించిన చిత్రాలన్నీ నన్ను గర్వపడేలా చేశాయి. కానీ, 'రెట్రో' మాత్రం నేను గర్వించే చిత్రంగా ఉంటుంది. ఇందులోని ప్రతి సన్నివేశం నాకు చాలా ఇష్టం. షూటింగు సమయంలో పొందిన అనుభూతి ఎన్నటికీ మరిచిపోలేనిది. సినిమా ఇంకా చూడకుండానే గట్టి నమ్మకంతో చెబుతున్నాను. ప్రస్తుతం 'రెట్రో' మూవీ ఎడిటింగ్ జరుగతోంది. త్వరలోనే మేకర్స్ ఆడియో, ట్రైలర్ రిలీజ్ తేదీలు వెల్లడిస్తారు' అని వివరించారు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో 'జన నాయగన్', 'కాంచన 4' చిత్రాలతో బిజీ గా ఉన్నారు.



## వామ్మో.. శ్రీలీల

బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న సినిమాలలో 'రాబిన్ హుడ్' ఒకటి. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఆమె నితిన్ కు జంటగా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కు ఆడియన్స్ నుంచి మంచి స్పందనే వచ్చింది. ఇక దర్శకుడు వెంకీ సోషల్ మీడియాలో షేర్ చేసే బీటీఎస్ వీడియోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతున్నాయి. కమాన్ గుస గుసా అంటూ ఇటీవల నితిన్ తో కలిసి సందడి చేసిన వెంకీ.. ఇప్పుడు శ్రీలీలకు సంబంధించిన వీడియోని పంచుకున్నారు. ఇండియాలో కోల్డ్ ప్లే, ఈడ్ షీరాన్ ఎంత ఫేమస్సో.. 'రాబిన్‌హుడ్' సెట్‌లో శ్రీలీల కూడా అంతే ఫేమస్" అంటూ వెంకీ కుడుముల ట్విట్టర్ ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. దీనికి శ్రీలీల సెట్లో పాట పడుతున్న ఓ వీడియోని జత చేసారు. ఇందులో శ్రీలీల ప్రొఫెషనల్ సింగర్ మాదిరిగా హావభావాలు పలికిస్తూ.. ఓ ఇంగ్లీష్ సాంగ్‌ను హమ్ చేస్తూ కనిపించింది. ఆమె ఏం పాట పాడిందనేది అర్థం కాలేదు కానీ.. అక్కడున్న మూవీ టీం అంతా చప్పట్లతో అభినందించారు. ఈ వీడియో షేర్ చేసిన దర్శకుడు కూడా 'అదేంటో కానీ ఎవరు పాడినా నాకు అర్థం కాదు' అంటూ ఫన్నీ కామెంట్ పెట్టారు. శ్రీలీల పాట పాడిన వీడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనికి మైత్రీ టీమ్ స్పందిస్తూ.. 'రాబిన్‌హుడ్ సెట్స్‌లో ఎప్పుడూ ఒక్క డల్ మూమెంట్ కూడా లేదు. త్వరలోనే సెకండ్ సింగిల్ అనౌన్స్ మెంట్ రాబోతోంది. చూస్తూనే ఉండండి" అని పోస్ట్ చేశారు. ఇక శ్రీలీలలోని సింగింగ్ టాలెంట్‌పై నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. డ్యాన్స్‌తో పాటుగా పాటలతో కూడా చింపే స్తుందేమోనని మరొకరు కామెంట్ పెట్టారు. మొత్తానికి నితిన్ సినిమాలో శ్రీలీలతో ఓ సాంగ్ పాడించారేమో చూడాలి.



## హీరో కోసం కోట్ల ఆస్తిని రాసిచ్చింది..

హీరో అభిమాని ఏకంగా కొన్ని కోట్ల విలువైన తన ఆస్తిని స్టార్ హీరో పేరు మీద రాసిచ్చి చనిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. సదురు హీరో చలించిపోయాడు. ఇంతకు ఏం జరిగిందంటే.. ముంబైకు చెందిన నిషా పాటిల్ కు నటుడు సంజయ్ దత్ అంటే పిచ్చి అభిమానం. చిన్నప్పటి నుంచి ఆయన్ను ఆరాధిస్తూ పెరిగింది. నామ్ నుంచి ఖల్ నాయక్ దాకా, సంజు నుంచి కెజిఎఫ్ 2 దాకా ప్రతి చిత్రాన్ని కొన్ని వందల సార్లు చూసింది. లెక్కలేనంత డబ్బు టికెట్లకే పెట్టింది. అయితే ఇటీవల నిషా పాటిల్ కన్నుమూసింది. ఆమె వయసు 62 సంవత్సరాలు. కన్నుమూసే నాటికి సుమారు 72 కోట్ల రూపాయల ఆస్తి నిషా పేరిట ఉంది. కాగా, అదంతా సంజయ్ దత్‌కు రాసేసి వెళ్లిపోపడం కుటుంబ సభ్యులను షాక్ కు గురి చేసింది. తన చివరి రోజులను ముందే గుర్తించిన నిషా పాటిల్ ఆస్తి డాక్యుమెంట్లను 2018లోనే లీగల్ గా రాయించి, బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బుని సంజయ్ దత్ కి అందజేయాలని లెటర్లు రాసి పక్కాగా బదలాయింపు చేసింది. ఇదంతా ఇంటికి దస్తావేజులు వచ్చాక కానీ.. సంజు బాబాకు మేటర్ అర్థం కాలేదు. అసలు పరిచయమే లేని ఒక అపరిచితురాలు ఆస్తి రాసివ్వడం చూసి నివ్వెరపోయాడు. విషాదం ఏంటంటే నిషా పాటిల్ ఇప్పటిదాకా సంజయ్ దత్ ని ప్రత్యక్షంగా కలవలేదు. కానీ.. తన హీరో మీద ప్రేమతో కోట్ల రూపాయలు కానుకగా ఇచ్చింది. సంజయ్ దత్ వాటిని స్వీకరించలేదు. త్వరలోనే వాళ్ళ ఫ్యామిలీకే అవి తిరిగి చెందేలా తన లీగల్ టీమ్ ని పురమాయించారు. ఇంత వీరాభిమానిని కలుసుకోలేకపోవడం కలవపరిచిందని, కనీసం కుటుంబ సభ్యులనైనా కలిసి కొంత ఊరట చెందుతానని సంజయ్ దత్ పేర్కొన్నారు.

## పిచ్చెకించిన ఎన్టీఆర్ వీడీకి వాయిస్ ఓవర్‌తో ప్రాణం

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది విజయ్‌కు 12వ చిత్రం. వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడిరచారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేపకొండ 'ఎక్స్' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్ అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్ కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.





# అక్రమార్కులపై కఠిన చర్యలు

## కుమురంభీం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవని కుమురంభీం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 208 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు తెలిపారు. మంగళవారం సిర్పూర్(టి)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సిర్పూర్(టి) పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఐవోకు అందిన పక్కా సమాచారం మేరకు సిబ్బందితో కలిసి హుడ్కిలి చెకోపోస్ట్ ప్రాంతంలో ఐచర్ వ్యాన్ను తనిఖీ చేయగా 108 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభ్యమైనట్లు తెలిపారు. డ్రైవర్ ఇషాక్ అహ్మద్‌ను విచారించగా తన యజమాని మహ్మద్ రజాక్ రహిమాన్ ఆదేశాల మేరకు మహారాష్ట్రలోని వీరూర్ గ్రామానికి చెందిన ఉప్పరె సంతోష్ వద్దకు తీసుకెళ్తున్నట్లు తెలిపాడు. సంఘటన స్థలానికి కిలోమీటర్ దూరంలో ఒక రెడ్ కలర్ మినీ మహింద్రా వాహనాన్ని తనిఖీ చేయగా 42 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభ్యమైనట్లు తెలిపారు. డ్రైవర్ మహ్మద్ కలీంను విచారించగా మహారాష్ట్రలోని వీరూర్ గ్రామానికి చెందిన ఉప్పరె సంతోష్ వద్దకు తీసుకెళ్తున్నట్లు తెలిపాడు. ఈ రెండు వాహనాలకు ఒకరే యజమాని అని గుర్తించామన్నారు. మధ్యాహ్నం సమయంలో వచ్చిన సమాచారం మేరకు ఇటికల పహడ్ గ్రామానికి వెళ్తున్న దారిలో గ్రౌండ్ వద్ద చెట్ల పొదల్లో ఒక మినీ మహీంద్రా వ్యాన్ గుర్తించామన్నారు. అక్కడికి వెళ్లి చూడగా మరో వాహనం కనిపించిందన్నారు. అందులోనూ 58 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లుగా గుర్తించామన్నారు. కాగజ్ నగర్ లోని తైటానగర్కు చెందిన సయ్యద్ ఆరిఫ్ ఆ వాహనం తనదేనని, తానే డ్రైవర్, యజమాని అని ఒప్పుకున్నాడు. ఈబియ్యం మహారాష్ట్రలోని వీరూర్ గ్రామానికి చెందిన ఉప్పరె సంతోషకు అప్పగించేందుకు వెళ్తున్నట్లు తెలిపాడు. వాహనాల యజమాని మహమ్మద్ రజిక్ రెహమాన్తో పాటు సయ్యద్ ఆరిఫ్లను విచారించగా అతను కూడా భీమిని మండలం జనకాపూర్ గ్రామానికి చెందిన రాకేష్, అశోక్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. పంచనామా నిర్వహిస్తున్న క్రమంలో ఇందులోని కొన్ని బియ్యం బస్తాలు డైరెక్టా తెలంగాణ ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న రేషన్ డీలర్ షాపులో నుంచి వచ్చినట్లుగా గుర్తించామన్నారు. దీనిపై పూర్తి విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ వెల్లడించారు. మూడు వాహనాల్లో కలిపి 208 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభ్యమైనట్లు ఎస్పీ పేర్కొన్నారు. వాటి విలువ రూ.7,48,800 ఉంటుందన్నారు. మొదటి వాహన డ్రైవర్ ఇషాక్ అహెమద్, రెండో వాహన డ్రైవర్ మహమ్మద్ కలీం, మూడో వాహన డ్రైవర్, యజమాని సయ్యద్ ఆరిఫ్ పై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎస్సై, కానిస్టేబుళ్లను ఎస్పీ అభినందించారు.

# నామినేషన్ల పరిశీలన పూర్తి

## గ్రాడ్యుయేట్ స్థానానికి 68, టీచర్ స్థానానికి 16 మంది బరిలో



**(ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి)**
కరీంనగర్-మెదక్-నిజా మాబాద్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు దాఖలైన నామినేషన్ల పరిశీలన ముగిసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 100 మంది అభ్యర్థులు 192 నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో వివిధ కారణాల వల్ల 32 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 68 ఆమోదించారు. టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 17 మంది 38 నామినేషన్లు దా ఖలు చేయగా ఒక నామినేషన్ రిజెక్ట్ అయింది. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్లు సమర్పించిన సందర్భంలో ఏవైనా లోపాలు ఉంటే గుర్తించి అభ్యర్థులకు షార్ట్ మెమోలు ఇచ్చి సరిచేసుకునేందుకు అవకాశం కల్పించామని అన్నారు. సరైన ఫార్మాట్లో సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ రామన్, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేశ్, ఏవో నరేందర్, తహసీల్దార్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లు నిలిపివేయడంపై ఆగ్రహం



## కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా
## కిష్టంపేటలోనూ రోడ్డెక్కిన రైతులు
## రెండు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
నాలుగు రోజులుగా పత్తి కొనుగోళ్లు చేపట్టకపోవడంపై రైతులు కన్నెర్ర చేశారు. ఈ మేరకు మంగళవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. రైతులు మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు నిలిపివేయడంతో పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోతున్నాయని, వాటి చార్జీల భారం తమపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సీసీఐ స్పందించి ఎప్పటికప్పుడు కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దుర్గం దినకర్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పత్తిని అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తున్నదన్నారు. జిన్నింగ్ మిల్లులో రోజుకు 1500 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, ఆ నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతులతో కలిసి అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

**సర్వస్ సమస్య వల్లే కొనుగోలు చేయడం లేదు..**
సర్వర్ సమస్య కారణంగానే పత్తి కొనుగోళ్లు రెండు రోజులుగా నిలిచిపోయి నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ హైమద్ తెలిపారు. పత్తి కొనుగోళ్లలో ఆధార్ ప్రామాణికత ముఖ్యమైందని, అయితే సర్వర్ సమస్యల కారణంగా పత్తి రైతులు తీసుకువచ్చే ఆధార్ అథెంటికేషన్ కావడం లేదన్నారు. సర్వర్ సమస్య తీరిన వెంటనే కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు. కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించే వరకూ రై తులు పత్తిని తీసుకురావద్దని సూచించారు.

**రెండు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు..**
**కౌటాల :** మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవీ మాత కాటన్ ఇండస్ట్రీస్‌లో పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. సోమవారం నుంచి సర్వర్ సమస్యతో పత్తి కొనుగోళ్లకు బ్రేక్ పడగా, మిల్లు వద్ద రెండు కిలోమీటర్ల మేర పత్తి వాహనాలు నిలిచిపోయాయి. వాహనాలు, డ్రైవర్ల కిరాయి భారం తమపై పడుతుందని, వెంటనే పత్తి కొనుగోళ్లు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, కొందరు గత్యంతరం లేక ఎంతో కొంతకు ప్రైవేట్ వ్యాపారులకు పత్తిని అమ్ముకొని వెనుదిరుగుతున్నారు.

**కిష్టంపేటలో రోడ్డెక్కిన కర్షకులు...**
**చెన్నూర్ :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామ సమీపంలోని వరలక్ష్మి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు మంగళవారం చెన్నూర్-మంచిర్యాల ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. మూడు రోజులుగా పత్తి వాహనాలతో ఇక్కడే ఉండాల్సి వస్తున్నదని, సీసీఐ అధికారులు ఆన్‌లైన్ పని చేయడం లేదంటూ నిర్లక్ష్యపు సమాధానమిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. మాజీ ఎంపీపీ మంత్రి బాపు మాట్లాడుతూ దళారులు-సీసీఐ అధికారులు కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారని, నిత్యం రోడ్డెక్కాల్సి వస్తున్నదని, ఈ విషయమై ఉన్నధికారులు స్పందించకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. రోడ్డుకు అడ్డంగా వాహనాలు పెట్టి రెండు గంటల పాటు ధర్నా చేయడంతో రెండు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మార్కెట్ సెక్రటరీ రామాంజనేయులు, పట్టణ సీఐ రవీందర్, ఎస్ఐ సుబ్బారావు, సీపీవో అక్కడికి చేరుకొని ఆన్‌లైన్ రాగానే పత్తి కొనుగోళ్లు చేపడుతామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. చెన్నూర్ మాజీ కౌన్సిలర్ మహేశ్, కిష్టంపేట సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్ పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి

## మార్కెటింగ్ శాఖ అదనపు డైరెక్టర్ రవికుమార్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అదనపు డైరెక్టర్ రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డును మంగళవారం సందర్శించారు. రైతులతో మాట్లాడి కొనుగోళ్లకు సంబంధించిన విషయాలపై ఆరా తీశారు. అనంతరం మార్కెటింగ్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో సీసీఐ ద్వారా ఎంతమేర పత్తి కొనుగోళ్లు చేపట్టారు.. ప్రైవేట్ వ్యాపారులు ఎంత కొనుగోలు చేశారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం సాంకేతిక సమస్యతో దేశవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు నిలిచిపోయినట్లు తెలిపారు. మంగళవారం ప్రైవేట్ వ్యాపారులు వేలం ద్వారా పత్తి క్వింటాలుకు రూ.6,930 ధర నిర్ణయించగా, వేలం ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కందుల కొనుగోళ్లను పరిశీలించి రైతుల ద్వారా . వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెటింగ్ ఏడీ గజానంద్, కార్యదర్శులు మధుకర్, శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు వందశా తం ఉత్తీర్ణత సాధించాలని ఐటీడీఏ డీడీ పి.రమాదేవి అన్నారు. మండలంలోని హట్టి, రాంజీగూడ ఆశ్రమ ఉన్నత పాఠశాలలతోపాటు రాంజీగూడలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. వంటగదులు, స్టోర్ రూంలు పరిశీలించారు. సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం 9, 10వ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు శ్రమించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, చదువులో వెనుకబడిన వారిపై దృష్టి సారించాలన్నారు. తాజా కూరగాయలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. రాంజీగూడ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతో ఇంగ్లీష్,తెలుగు పుస్తకాలు చదివించాలని సూచించారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా కార్యాచరణ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
ఎండల తీవ్రత నేపథ్యంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ముందస్తు కార్యాచరణ ప్రారంభించామని ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ రాథోడ్ శేషారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 10న 15,998 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదు కాగా, ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో 1.68 మిలియన్ యూనిట్లు నమోదైందని తెలిపారు. రానున్న మూడు నెలల్లో కూడా గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం వేసవి కార్యాచరణ, ప్రణాళిక సిద్ధం చేసి అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 187 కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని, 86 ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచుతామని తెలిపారు. సబ్ స్టేషన్లలో ఆరు అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్లు నెలకొల్పుతామని, రెండు పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచుతామని వివరించారు. అవసరం మేరకు కొత్త ఫీడర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, మెయింటనెన్స్ వలన ఏ ఇతర కారణాలతో విద్యుత్ సరఫరా నిలిచినా ఇంటర్ లింక్ ద్వారా సరఫరా పునరుద్ధరించేలా 2 ఇంటర్ లింకింగ్ లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సరఫరాలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, మెయింటనెన్స్ సమయాల్లో, ఇతర కారణాలతో వినియోగదారులకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు 21.26 కేఎంల ఇంటర్ లింకింగ్ లైన్ ఏర్పాటు చేస్తామని, కొత్త ఫీడర్లు ఏర్పాటు చేసి, ఫిబ్రవరి చివరివరకు పనులు పూర్తిచేస్తామన్నారు.



## చుక్కలదుప్పిపై వీధికుక్కల దాడి

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
వనం నుంచి జనావాసాల్లోకి వచ్చిన ఓ చుక్కలదుప్పీపై వీధికుక్కలు దాడిచేయడంతో గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం ముల్కల్ల అటవీ బీట్ పరిధి నుంచి చుక్కలదుప్పి గుడిపేట గ్రామ శివారులోని ఎస్సీ కాలనీలోకి ప్రవేశించింది. కాలనీలోని వీధికుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. గమనించిన స్థానికులు వాటి బారి నుంచి కాపాడి అటవీ అధికారులకు సమాచారం అందించారు. పాతమంచిర్యాల అటవీ బీట్ సెక్షన్ అధికారి అతావుల్లా, బీట్ అధికారి రాజేందర్ గ్రామానికి చేరుకుని దుప్పి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వైపు వెళ్లేలా చేశారు. ఇటీవల కరీంనగర్ నుంచి తీసుకువచ్చి హాజీపూర్ మండలం గడపూర్ పంచాయతీ పరిధిలోని జంగల్ సఫారీలోకి వదిలి పెట్టిన చుక్కలదుప్పిగా గుర్తించారు.

## నూతన డైరెక్టర్లకు సన్మానం

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
సింగరేణి నూతన డైరెక్టర్లను మంగళవారం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ సన్మానించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్లో డైరెక్టర్(ఆపరేషన్) ఎల్వీ సూర్యనారాయణ(డైరెక్టర్పా) కొప్పుల వెంకటేశ్వర్ను సత్కరించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు.

## పత్తి కొనుగోళ్లు నిలిపివేత

**చెన్నూరు, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
పత్తి కొనుగోళ్లు ఆధార్ ప్రామాణికంగా ఉండడంతో సోమవారం నుంచి సర్వర్ డౌన్ కారణంగా కొనుగోళ్లు నిలిపివేశామని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. ఆధార్ పునరుద్ధరైనతర్వాత కొనుగోళ్లు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## రూ.1.28 లక్షల ఆర్థిక సాయం

**దండేపల్లి, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తాళ్లపేటకు చెంది న బోడకుంట చిన్న రాయమల్లు ఇటీవల జరి గిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి వైద్య ఖర్చుల కోసం స్థానికులు వాట్సాప్ గ్రూప్లో షేర్ చేయగా, దాత ల ద్వారా రూ.1.28 లక్షలు జమయ్యాయి. వాటిని రాయమల్లు కుటుంబ సభ్యులకు మంగళవారం అందించారు. మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ పు ట్టపాక తిరుపతి, పెరిక సంఘం నాయకుడు కిషన్, ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, నగేష్, రాజ శేఖర్, తిరుపతి పాల్గొన్నారు.

## కళాశాలలపై చర్య తీసుకోవాలి

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలపై చర్య తీసుకోవాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయంలో పలు విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల సమాచారం సేకరించి విద్యార్థులు, తల్లిదండ్రులకు ఫోన్ చేస్తూ మభ్యపెడుతున్నారన్నారు. పీఆర్వోలను పెట్టుకుని అడ్మిషన్లకు తిప్పుతూ ఐఐటీ, నీట్ పేరిట లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసినవా రిలో వీజేఎస్, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు ప్రవీణ్, సల్మాన్పషా ఉన్నారు.

# ప్రభుత్వ ఐటీఐలలో ఆధునిక సాంకేతిక శిక్షణ

**మందమర్రి, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఐటీఐలలో ఆధునిక సాంకేతిక శిక్షణ అందుబాటులో ఉందని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని పాలచెట్టు ఏరియా సమీపంలో ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రిలో ఐటీఐకి అనుబంధంగా నిర్మిస్తున్న ద్వారా విద్యార్థులకు ప్రత్యేక సాంకేతికతతో కూడిన శిక్షణ అందుతుందన్నారు. దీని కోసం ప్రత్యేక శిక్షకులను నియమిస్తామని తెలిపారు. టాటా సంస్థ, తెలంగాణ ప్రభుత్వం (ఎంవోయూ)తో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మొదటి ఏటీసీ సెంటర్ మందమర్రిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్లో ఏర్పాటు చేసిన కోర్సుల్లో 172 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారన్నారు. రూ.4.70 కోట్లతో నిర్మిస్తున్న భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ మోతీలాల్నాయక్, చీఫ్ ఇంజినీర్ శ్యాంసుందర్, టాటా సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ బస్వరాజు, తహసీల్దార్ సతీశ్ కుమార్, డీటీ రవీందర్, ఐటీఐ ప్రిన్సిపాల్ దేవానంద్, సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా అమ్మవారికి బోనాలు

**కుంటాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండల కేంద్రంలో మంగళవారం శ్రీ గజ్జలమ్మ ఆలయ 5వ వార్షికోత్సవాల్లో భాగంగా మహిళలు బోనాలను చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో భాజా బజంత్రీలు, మంగళ హారతులు బోనాలతో ప్రధాన వీధుల కుండా శోభాయాత్ర నిర్వహించారు. ఆడుతూ పాడుతూ ఊరేగింపుగా వెళ్లిన తీరు ఆకట్టుకుంది. ఏటా అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్థులు తెలిపారు.



## మెరుగైన విద్యుత్ సరఫరా

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని, దానికి అనుగుణంగా సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని ఎన్పీడీసీఎల్ మంచిర్యాల సర్కిల్ ఎస్ఈ గంగాధర్ తెలిపారు. సర్కిల్ పరిధిలో ఈనెల 10న 162.2 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైందన్నారు. రాబోయే మూడు నెలల్లో డిమాండ్ పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. వేసవికి ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకుని అందుకు సరిపడా సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా 196 కొత్తగా ట్రాన్స్ఫర్మర్లు ఏర్పాటు చేసి 119 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచామన్నారు. ్లరు. 5 పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి 6 పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచామన్నారు. అవసరం మేరకు కొత్త ఫీడర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, మెయింటనెన్సు వలన ఏ ఇతర కారణాలతో విద్యుత్ సరఫరా నిలిచినా ఇంటర్ లింక్ ద్వారా సరఫరా పునరుద్ధరించేలా 2 ఇంటర్ లింకింగ్ లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. వేసవిలో నగర ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్పీడీసీఎల్ మంచిర్యాల సర్కిల్ ఎస్ఈ గంగాధర్ ఈ సందర్భంగా తెలిపారు.

## అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న(గురువారం) జిల్లాస్థాయి యూత్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తామని అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సాంబమూర్తి, ఇ. మారయ్య, చైర్మన్ కె. సంపత్రెడ్డి తెలిపారు. 14 ఏళ్ల బాలబాలికలకు ట్రైఅథ్లాన్ 60 మీటర్ల లాంగ్‌జంప్, హైజంప్, షాట్పుట్, 16 ఏళ్ల బాలబాలికలకు 5 మీటర్ల లాంగ్‌జంప్, అప్రోచ్, హైజంప్ సీజర్, షాట్పుట్, స్టాండింగ్ త్రో, జావలిన్ త్రో 10 మీటర్లు. 18 ఏళ్ల బాలబాలికలకు 100, 200, 400, 1000 లాంగ్‌జంప్, హైజంప్, షాట్పుట్ జావలిన్ త్రో డిస్కస్ త్రో, అండర్ 20 బాలబాలికలకు 400 మీటర్ల లాంగ్‌జంప్, హైజంప్, షాటుట్ డిస్కస్ త్రో, జావలిన్ త్రో ఉంటాయని వివరించారు. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ మైదానంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపిక పోటీలకు వచ్చే క్రీడాకారులు ఉదయం 7:30 గంటలకు రిపోర్టు చేయాలని సూచించారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని ఆయన తెలిపారు. క్రీడాకారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

## మాలీ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సుకుమార్



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సుకుమార్ పెట్కూలే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాతీయ అధ్యక్షుడు విలాసరావు పాటిల్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, యువజన, మహిళా కమిటీలను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా సుకుమార్, ఉపాధ్యక్షులుగా సురేశ్, నారాయణ, కోశాధికారిగా సతీశ్, సంయుక్త కార్యదర్శిగా రామకృష్ణ ఎన్నికయ్యారు. ఉమ్మడి జిల్లా పటేల్ సంఘం అధ్యక్షుడిగా నారాయణ,కార్యనిర్వాహక అధ్యక్షుడిగా శంకర్ ఎన్నికయ్యారు.

## నవోదయ విద్యాలయాన్ని తరలించవద్దు



**మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గం నేరేళ్ల గ్రామానికి కేటాయించిన నవోదయ విద్యాలయాన్ని వేరే చోటకు తరలించవద్దని కోరుతూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్‌కు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి వినతి పత్రం అందించారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి విన్నవించారు. నవోదయ విద్యాలయం తరలిస్తున్నారని ప్రజలు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. నవోదయ విద్యాలయం ద్వారా అనేక దళిత విద్యాకుసుమాలు విరబూస్తాయని పేర్కొన్నారు. నవోదయ విద్యాలయం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించిందని, 30ఎకరాల భూమిని కేంద్రానికి అప్పగించడం జరిగిందన్నారు. తాత్కాలిక భవనంలో తరగతులు ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం నవోదయ విద్యాలయం ఆపి వేసినట్లు ప్రచారం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్‌లో విద్యా భివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సాను కూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.

**స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి...**
పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం ఎన్‌పీటీసీలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం పార్లమెంట్ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ఎన్‌టీపీసీలో ఉద్యోగా వకాశాల కోసం స్థానిక యువత ఎంతగానో ఆశతో చూస్తున్నారన్నారు. రామగుండంలో కొత్త విద్యుత్ ప్లాంటులో నష్టపోతున్న వారికి మినహా యింపు వర్తింపజేయకపోవడంవల్ల విద్యుత్ నష్టాలు కలుగతాయన్నారు. పెద్దపల్లి, రామగుండంలోని స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, దీంతో నిరుద్యోగుల సంఖ్య తగ్గుతుందన్నారు. భూములు కోల్పోయిన వారికి సహాయం అందించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హా మీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.

## తేనెటీగల దాడిలో గాయాలు

**నెన్నెల, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మన్నెగూడంలో మంగళవారం తేనెటీగలు దాడి చేయడంతో గాయాలయ్యాయి. మన్నెగూడం శివారు అటవీ సమీప ప్రాంతంలో ఉపాధి పనులు జరుగుతుండగా చంద్రయ్య కూలీల హాజరు వేసుకుని ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో తేనెటీగలు దాడి చేయడంతో అతని వీపు, తల, ము ఖంగా గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో నెన్నెల పీహెచ్‌సీకి తరలించగా అక్కడ ప్రాథమికచికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం బెల్లంపల్లి ఆస్పత్రికి తరలించారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వార్తలు
12 | బుధవారం । 12 ఫిబ్రవరి । 2025
https: epaper.prabhathasamacharam.com

# బాసర ఆలయంలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి పూజలు






**బాసర, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో మంగళవారం త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని ఆలయ అధికారులు అర్చకులు మంగళ వాయిద్యాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి తో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి హారతినిచ్చి ఆశీర్వదించారు. ఆలయ ఆశీర్వచన మండపంలో గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, చైర్మన్ శరత్ పాటక్ శాలువాతో సత్కరించి అమ్మవారి జ్ఞాపికను, ప్రసాదాన్ని అందజేశారు.వీరి వెంట ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వున్నారు. గవర్నర్ కు అమ్మవారి ఆలయ విశిష్టత,చరిత్రను వివరించారు.

**బ్రహ్మీ తీర్థ ఉత్సవంలో పాల్గొన్న గవర్నర్..**

ప్రతి సంవత్సరం మాఘ మాసంలో ఆలయ సమీపం లోని నైమి శరణ్య యాగ శాలలో నిర్వహించే బ్రహ్మీ తీర్థ ఉత్సవంలో త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా నైమిశరణ్య యాగశాల నిర్వాహకులు గవర్నర్‌ను ఘనంగా సత్కరించారు.

**బీజేపీ కార్యకర్త ఇంట్లో గవర్నర్ అల్పాహారం..**

ఉదయం భారతీయ జనతా పార్టీ కార్యకర్త మాజీ సర్పంచ్ శైలజా సతీశ్వర్ రావు ఇంట్లో త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రాసేనారెడ్డి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు గవర్నర్‌ను సన్మానించారు.

### బాసర అర్జీయూకేటీలో

# గోకార్టింగ్ వాహనం ఆవిష్కరణ



**బాసర, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర అర్జీయూకేటీలోని ప్రతిభావంతులైన మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు రూపొందించి అభివృద్ధి చేసిన గోకార్టింగ్ వాహనాన్ని ఇన్చార్జి వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్ఓ ప్రొఫెసర్ మురళీదర్శన్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విద్యార్థులు, అధ్యాపకుల కృషి ఫలితంగా దేశంలోని అత్యుత్తమ జట్లతో పోటీ పడేందుకు సిద్ధంగా ఉన్న అగ్రశ్రేణి వాహనం రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. వాహనం తయారీకి ఆర్థికసాయం, సహకారం అందించిన స్మార్ట్ ఇన్ఫోటెక్, పెన్నామ్ ఫౌండేషన్, పూర్వ మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల వినూత్న డిజైన్, అసాధారణ ఇంజినీరింగ్ నైపుణ్యాలు చాంపియన్షిప్లో గణనీయమైన ప్రభావం చూపుతాయనే నమ్మకం ఉందని వెల్లడించారు. విభాగాధిపతి ప్రొఫెసర్ చరణ్ రెడ్డి, అధ్యాపకులు ప్రొఫెసర్ రాహుల్, ప్రొఫెసర్ మహేశ్, విద్యార్థుల కృషిని అభినందించారు. చాంఫియన్‌షిప్‌లో విజయం సాధించాలన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించేందుకే 'స్పందన' ప్రత్యేక ప్రజావాణి

**భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు**
**జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి అర్జీలు స్వీకరించిన కలెక్టర్**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**






**నిర్మల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం నిర్మల్ పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు శాఖలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకై ఏర్పాటు చేసిన 'స్పందన' ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు రెవెన్యూ, పోలీసు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, పోలీస్ శాఖలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి రెవెన్యూ, పోలీసు అధికారులకు పలుకీలక సూచనలు చేశారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా భూ సమస్యలకు సంబంధించి అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమం ద్వారా జిల్లాలో చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న పలు భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందిన వెంటనే అవసరమైన చోట హద్దులు గుర్తించుటకు రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో వెళ్లి భూ హద్దులను గుర్తించాలన్నారు. ప్రతి మంగళవారం తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించబడతాయని కలెక్టర్ తెలి పారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలపై ఫిర్యాదులను అందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ రాజు పాల్గొన్నారు.

### వన్యప్రాణులకు ఇబ్బంది

# లేకుండా రోడ్డు నిర్మాణం



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

వన్యప్రాణుల సంచారానికి ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని పీసీసీఎఫ్ ఏలుసింగ్ మేరు అన్నారు. తిర్యాణి మండలం రొంపెల్లి నుంచి గుండాల గ్రామం వరకు నూతనంగా నిర్మిస్తున్న ప్రాంతాన్ని మంగళవారం సీఎఫ్ శాంతారాంతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడు తూ వన్యప్రాణులు అటవీప్రాంతంలో స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు వీలుగా రోడ్డు మధ్యలో ఒకచోట పాస్ఎకో వంతెన నిర్మించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో వేగంపెంచి వీలయినంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్, మంచిర్యాల డివిజన్ ఫారెస్టు అధికారులు సుశాంత్, సుఖ్‌దేవ్, విశ్వనాథ్, వేణుబాబు, రేంజ్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు



**నిర్మల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

పదోతరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా పేర్కొన్నారు. టీ-శాట్ టీవీ చానెల్ ద్వారా యోగితారాణా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై పలు సూచనలు చేశారు. మంగళవారం మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలిసి డీఈవో రామారావు ముఖాముఖి కార్యక్రమాన్ని వీక్షించారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై సాధన చేసి, ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించేలా చూడాలని సూచించారు. ఆయా సబ్జెక్టుల రివిజన్ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. స్లిప్ టెస్టులు, ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ, జిల్లా పరీక్షల బోర్డు సహాయ కార్యదర్శి భానుమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రూ.5.70 లక్షల నగదు పట్టివేత

**ముథోల్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బెల్లరోడా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద మంగళ వారం రూ.5.70 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై శాముల్ తెలిపారు. కరీంనగర్ నుంచి మహారాష్ట్రలోని భోకర్ వెళ్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా నగదు పట్టుబడినట్లు ఆయన పేర్కొన్నారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువల్ల ఎవరైనా రూ.50 వేలకు మించి తీసుకెళ్లవద్దని, ఒకవేళ తీసుకువెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు




# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉద్దవ్ అన్నారు. మండలంలోని పంగిడి మాదర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. టీచర్లు విధులకు సకాలంలో హాజరై లొకేషన్తో కూడిన సెల్ఫీ ఫొటో పంపించాలన్నారు. పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ ప్రకా రం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సాగర్, ఎస్ఈఆర్పీ వెడ్మ యశ్వంత్రెవు, హెచ్ఎంలు నైతం కృష్ణారావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.